క్లుప్తంగా

జగనన్న గోరుముద్ద పరిశీలన

సోంపేట: సోంపేట ఉన్నత పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, ఎంఈవో–1 ఎస్.జొరాడు బుధవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాశా ఖాధికారి–2 కృష్ణంరాజు, ప్రధానోపాధ్యాయు డు సోమేశ్వరరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లోకనాథం, ఎంపీటీసీ సభ్యుడు బి.ధర్మారాజు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి


ర్యాలీ చేస్తున్న దృశ్యం

కంచిలి: బాల్య వివాహాలను అంతా కలిసి నిర్మూలించాలని ఐసీడీఎస్ లీగల్‌సెల్ ప్రొబెషన్ ఆఫీసర్ తలే లక్ష్మణరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బాల్య వివాహ నిరోధక, పర్యవేక్షణ కమిటీలు, మండల పరిధిలో బాలల సంక్షేమ, రక్షణ కమిటీలు ఏర్పాటుపై అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఎంఎస్‌కేలకు బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థు లు, అంగన్‌వాడీ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

మందిరానికి వితరణ

సంతబొమ్మాళి: మేఘవరం పంచాయతీ టెంకూరు గ్రామంలోని ఆంజనేయస్వామి మందిరానికి రూ. 10 వేలు విలువ చేసే డోలక్, ఇతరత్రా వస్తువులను మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి సమకూర్చారు. వీటిని బుధవారం అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

టెక్కలి రూరల్: ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు ఎచ్చెర్ల మండలం కేసరావుపేట వద్ద జరిగిన రాష్ట్రస్థాయి అండర్–19 బ్యాడ్మింటన్ పోటీల్లో టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వి.యోగి, సత్తారు కిరణ్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది, పీడీ జగ్గమ్మ అభినందించారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఇచ్ఛాపురం: అంతర్జాతీయ కరాటే పోటీల్లో పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభచాటి బంగారు, రజత పతకాలు సాధించారు. ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు విశాఖలోని పోర్టు స్టేడియంలో నిర్వహించిన వాడోకాయ్ కరాటే పోటీల్లో 13, 25 కిలోల విభాగంలో పాల్గొన్న డి.పూజ కుమిటిలో స్వర్ణం, కాటాలో కాంస్య పతకం, 43 కేజీల విభాగంలో టి.సాయిప్రియ కుమిటిలో కాంస్యం, కాటాలో రజత పతకాలు సాధించారు. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులను హెచ్ఎం వై.లత, సిబ్బంది అభినందించారు.

డీలర్ల సంఘ కార్యవర్గం ఎన్నిక

టెక్కలి రూరల్: మండల ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడుగా కిమిడి శ్రీనివాసరావు, కార్యదర్శిగా కె.చిట్టమ్మ, కోశాధికారిగా బి.గాసవయ్య ఎన్నికయ్యారు.

యాజమాన్య హక్కుతో రుణ సాయం

టెక్కలి: ప్రభుత్వం అమలు చేసిన జగనన్న భూహక్కు–భూ రక్ష పథకంతో ఇంటి యజమానులకు యాజమాన్య హక్కుతో పాటు రుణ సదుపాయం వర్తిస్తుందని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ తెలిపారు. బుధవారం టెక్కలిలో తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన నగదు రహిత కార్యకలాపాలను కచ్చితంగా నిర్వహించాలన్నారు.

క్రీడా కిట్లు పంపిణీ

కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ ఆడుదాం ఆంధ్రా కిట్లను సచివాలయాల సిబ్బందికి బుధవారం పంపిణీ చేశారు. ఈవోపీఆర్‌డీ బి.రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్ ఉన్నారు.

ముగిసిన క్విట్ ఇండియా వీక్

కవిటి: జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు క్విట్ ఇండియా వీక్ కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయని బిగొనవపుట్టుగ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఖగేశ్వరరావు అన్నారు. పాఠశాలలో ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. వారం రోజుల పాటు కోకరిక్యులర్ యాక్టివిటీస్ చేపట్టినట్టు డ్రిల్‌మాస్టర్ బల్లెడ రమేష్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాశీబుగ్గ: కాశీబుగ్గ–పలాస జంట పట్టణాలను కలిపే కేటీరోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నందున గురువారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ భూషణరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. హరిశంకర్ సినిమా థియేటర్ నుంచి బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, డెంకి వీధి, పల్లి వీధి, ఆంధ్రాబ్యాంక్ లైన్, మహిరాణిపేట, న్యూకాలనీ, పోలీస్‌స్టేషన్ స్ట్రీట్, ఫిష్ మార్కెట్, గాంధీనగర్, శారదనగర్, పెంటవీధి, వివేకానందకాలనీ, తిలక్‌నగర్, హరిజనవీధి ప్రాంతాలకు సరఫార నిలిపి వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సీఎం జగన్‌తోనే సుస్థిర పాలన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుస్థిర పాలన సాధ్యమని ప్రజాప్రతినిధులు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పథకాల బోర్డులను, వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. నిరంతరం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.


కవిటి: జగతిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


టెక్కలి: లింగాలవలసలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్


ఇచ్ఛాపురం రూరల్: కేధారిపురంలో పర్యటిస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్


టెక్కలి: బొరిగివేటలో ప్రచార కిట్లు అందజేస్తున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు


వజ్రపుకొత్తూరు: అనంతగిరిలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సర్పంచ్ మల్లేశ్వరరావు, అధికారులు


కాశీబుగ్గ: పలాస మండలం గురుదాసుపురంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


సంతబొమ్మాళి: కె.లింగూడులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి


కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు నర్సిపురం కాలనీలో పాల్గొన్న ప్రజలు


మందస: భేతాళపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య


నందిగాం: దిమ్మిడిజోలలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి తదితరులు


కోటబొమ్మాళి: దంతలో డిస్‌ప్లేబోర్డును ఆవిష్కరిస్తున్న కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు తదితరులు


సోంపేట: జింకిభద్రలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయం

- టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- కల్లాడ పంచాయతీలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

నందిగాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంతో గ్రామాల్లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. కల్లాడ పంచాయతీ కైజోల, భర్తుపురం గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి.. అందుకు సంబంధించిన బ్రోచర్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. అందులో భాగంగానే సంక్షేమ పథకాల్లో అగ్రస్థానం వారికే అందిస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సంపతిరావు రాఘవరావు, దువ్వాడ హైందవి, మోహనరావు, మడపాల తిరుపతిరావు,రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


భర్తుపురంలో బ్రోచర్లు పంపిణీ చేస్తున్న దువ్వాడ వాణి

గ్రామీణ క్రీడాకారుల గుర్తింపునకే 'ఆడుదాం ఆంధ్రా'

టెక్కలి: గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఆడుదాం–ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి మండలం ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలకు సంబంధించి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి క్రీడా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, వైస్ ఎంపీపీ ఎం.కిశోర్, ఇన్‌చార్జి ఎంపీడీవో హెచ్.వి.రమణమూర్తి, నాయకులు జి.అప్పలరెడ్డి, ఎస్.అప్పలరెడ్డి, వై.అనంతయ్య, ఎ.రాహుల్ పాల్గొన్నారు.


టెక్కలి: కిట్లను అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ సరోజనమ్మ

పారదర్శకంగా 'నాడు-నేడు' పనులు

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక రూరల్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీతో పాటు కవిటి మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నాడు–నేడు పనులు పారదర్శకంగా చేపట్టాలని సీడీపీవో పురాణం నాగరాణి అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం అంగన్‌వాడీ, గ్రామ, వార్డు సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆమె మాట్లాడారు. మొదటి విడతలో 67 కేంద్రాలకు 18 అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్, మరుగుదొడ్లు, మంచినీరు, రంగులు వేయడం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పనులు నాణ్యత కోసం అంగన్‌వాడీ కార్యకర్త, ఇంజినీరింగ్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, ముగ్గురు తల్లులతో కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ ఈడబ్ల్యూడీసీ జేఈ అట్టాడ సునీల్‌కుమార్, ఏసీడీపీఓ యాళ్ల లావణ్య, సూపర్‌వైజర్లు ఎస్.సీలవేణి, బి.సుజాత, జె.లక్ష్మి, పి.పల్లవి, పి.పుష్పలత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగరాణి

ప్రాధాన్యతాక్రమంలో సమస్యల పరిష్కారం

- కోటబొమ్మాళి మండల సమావేశం

కోటబొమ్మాళి: మండలంలోని 38 పంచాయతీల్లో నెలకున్న వివిధ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు చెప్పారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఫణీంద్రకుమార్‌కు సూచించారు. మండలాభివృద్ధి అధికారి మాట్లాడుతూ.. మండల తీర్మానం మేరకు గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీచేసి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు కోరారు. మంచినీరు, ఇళ్ల స్థలాల కేటాయింపు, నాడు–నేడు, అంగన్‌వాడీ, ఉపాధిహామీ పనుల నిర్వహణపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో డీఎస్‌డీటీ కె.రాము, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కావ్యశ్రీ, మండల జేఈ లతాశ్రీ, ఏపీవో అరుణ్‌కుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

ఉత్తమ బోధనతో విద్యార్థుల సామర్థ్యం పెరగాలి

మందస: ఉపాధ్యాయుల ఉత్తన బోధనలతో విద్యార్థుల్లోని సామర్థ్యం పెంపొందాలని జిల్లా సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి గుంట లక్ష్మీనారాయణ అన్నారు. హరిపురం, మందసలలోని తెలుగు, ఒడియా పాఠశాల సముదాలయాల్లో ఆకస్మిక తనిఖీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. లిప్ బోధనలో ప్రగతి సాధన, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోధనలో ప్రగతి సాధిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠాలను చక్కగా బోధించాలని, పెత్తనం చెలాయించరాదన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి అనుసరించే విధానాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఉపాధ్యాయుల కంటే గొప్ప బోధనా గ్రంథం ఉండదన్నారు. విద్యార్థులకు సేచ్ఛావాతావరణంలో విద్య నేర్పించాలన్నారు. బేస్‌లైన్ టెస్ట్ పాఠశాలల ప్రారంభంలోనే జరగాలని, అకడమిక్ సిలబస్ క్యాలండర్ సూచిక మేరకు పూర్తి చేయాల్సి ఉన్నందున పూర్తిస్థాయిలో దృష్టి సారించడం కష్టంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఎం.భాస్కరరావు, హెచ్ఎం ఉమారాజ్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

సంక్షిప్తంగా...

యూటీఎఫ్ నూతన కార్యవర్గం

కాశీబుగ్గ: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పలాస మండల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికైంది. గౌరవ అధ్యక్షులుగా గున్న మధుసూదనరావు, అధ్యక్షుడుగా ఇ.సిద్దూ, ప్రధాన కార్యదర్శిగా ఎస్వీ రమణ, సహాఅధ్యక్షులుగా ఎం.సంతోష్, జి.వేదవతి, కోశాధికారిగా కె.గోపి, జిల్లా కౌన్సిలర్లుగా కె.రమేష్, టి.జయరాం, బత్తిని ఓంకార్, జి.నాగేశ్వరరావు, డి.జనార్దనరావు, టి.అప్పారావు, టి.చందు, టి.వేణుగోపాల్, మహిళా విభాగంలో బి.లక్ష్మి, కె.తులసిబాయ్, డి.శ్రీదేవి, జి.పద్మ, ఎస్.సూర్యకుమారి, బి.రామతులసి, బి.రాజేశ్వరి, హెచ్.వాసంతి, ఎన్ లక్ష్మి, డి.హైమావతి, మండల కార్యదర్శులుగా కె.రవీంద్రరావు, జి.శ్రీనివాస్‌బాబు ఉన్నారు.

అత్యవసర వైద్యంపై అవగాహన ఉండాలి

టెక్కలి: అత్యవసర ప్రమాద సమయాల్లో ఎటువంటి వైద్యం చేయాలో 108 వాహనాల్లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ సిబ్బందికి కనీస అవగాహన ఉండాలని జిల్లా మేనేజర్ డి.హరిప్రసాద్ సూచించారు. టెక్కలి డివిజన్‌లో 108 వాహనాల్లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ సిబ్బందికి బుధవారం టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో శిక్షణ తరగతులు నిర్వహించారు. గుండెకు కలిగే ఆరోగ్య సమస్యలు, అపస్మారక స్థితిలో ఉన్న వారికి వైద్యం, సీపీఆర్ విధానం, ఎయిర్ వే మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా అధికారులు రంగప్రసాద్, ఎన్.కృష్ణారావు శిక్షణ ఇచ్చారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం


బాధితుడికి సాయం అందజేస్తున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: కేధారిపురం గ్రామానికి చెందిన నర్సింగ్ శెట్టి పూరిల్లు ఇటీవల కాలిపోయింది. ఇతని కుటుంబాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ బుధవారం పరామర్శించారు. బాధితునికి రూ.5 వేలు నగదును అందజేశారు. జగనన్న కాలనీలో ఇంటి స్థలం ఇచ్చేందుకు గృహ నిర్మాణశాఖాధికారులతో మాట్లాడారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ నీలాపు సారధిరెడ్డి, ఎంపీటీసీ నీలాపు జగదీష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి ఉన్నారు.

సీడాప్ చైర్మన్ సాయం..

నర్సింగ్ శెట్టి కుటుంబాన్ని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. బాధితునికి బియ్యం బస్తా, దుప్పట్లు, ఆర్థిక సాయం చేశారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి, సర్పంచ్ నీలాపు సారధిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నీలాపు జగదీష్‌రెడ్డి, చినపాన భోగయ్య ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

కాశీబుగ్గ: దేవునల్తాడ గ్రామానికి చెందిన నల్లాన నాగరత్నం కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 65 వేలు మంజూరైంది. నాగరత్నం మోకాలు చిప్ప అరిగిపోవడంతో రీప్లేస్‌మెంట్ నిమిత్తం సీఎం సహాయనిధి మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్‌ను నాగరత్నం భర్త శంకరరావుకు బుధవారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, దేవునల్తాడ సర్పంచ్ వరదరాజు, ఎంపీటీసీ సభ్యుడు వెంకన్న ఉన్నారు.

జగనన్న కాలనీల్లో విద్యుత్ దీపాలు ప్రారంభం

సోంపేట: జగనన్న కాలనీల్లో కనిపిస్తున్న విద్యుత్ వెలుగులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శ పాలనకు నిదర్శనమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. జింకిభద్ర, బెంకిలి సచివాలయాల పరిధిలోని జగనన్న కాలనీల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ సరఫరా, వీధి దీపాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల పక్షపాతి సీఎం జగన్ అన్నారు. పేదలకు ఇంటి స్థలాలు అందజేయడంతో పాటు నిర్మాణాలు చేపట్టడం, మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలాసపురం, జింకిభద్ర సర్పంచ్‌లు తడక జోగారావు, తామాడ పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, నాయకులు సాహూకారి జానీ, బత్తుల శంకరరావు, అనంత్ పెద్దకోటి, తామాడ వాసు, ఎన్ని అజయ్ పాల్గొన్నారు.


విద్యుత్ సరఫరాను ప్రారంభిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

కేశుపురం మహిళా పోలీస్‌కు అవార్డు

ఇచ్ఛాపురం రూరల్: కేశుపురం గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ మధర్బీ ఉత్తమ పనితీరు అవార్డును దక్కించుకున్నారు. విధుల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను పరిగణంలోకి తీసుకొని ఈ అవార్డును బుధవారం శ్రీకాకుళంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి.ఆర్.రాధిక, అడిషనల్ ఎస్పీలు తిప్పేస్వామి, విఠలేశ్వరరావులు ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందించారు. రెండవ సారి జీఎంఎస్‌కె షేక్ మధర్బీ అవార్డు తీసుకోవడంపై సీఐ ఆర్.ఈశ్వర చంద్ర ప్రసాద్, రూరల్, పట్టణ ఎస్సైలు రమేష్, గోవిందరావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, ఎంపీటీసీ సభ్యుడు మాసుపత్రి చక్రవర్తి రెడ్డి అభినందలు తెలియజేశారు.


షేక్ మధర్బీకు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక

మండల బడ్జెట్ ఆమోదం

నందిగాం: నందిగాం మండల పరిషత్ 2023–24 సంవత్సర సవరణ బడ్జెట్, అలాగే 2024–25 సంవత్సరానికి సంబంధించి అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన ఎంపీడీఓ శివప్రసాద్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేశారు. 2023–24 సవరణ బడ్జెట్‌లో వచ్చిన ఆదాయానికి 15 శాతం షెడ్యూల్ కులాలు, ఆరు శాతం షెడ్యుల్ తెగలు, 15 శాతం మహిళా శిశు సంక్షేమం, 12 శాతం మంచినీరు, 23 శాతం మెయింటెనెన్స్, 15 శాతం కార్యాలయ నిర్వాహణ, పది శాతం సెక్టోరియల్ యాక్టివిటీ, నాలుగు శాతం కంటిన్‌జెన్సీ అగంతక వ్యయం కోసం కేటాయిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో వైఎస్ ఎంపీపీలు సువ్వారి వసంత్ కుమార్, రేగల లక్ష్మీకాంతం, కురమాన బాలక్రిష్ణారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు పాల్గొన్నారు.


బడ్జెట్‌ను సభకు వివరిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి

కరువు నియోజకవర్గంగా గుర్తించాలి

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా గుర్తించాలని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. ముచ్చింద్ర, కేధారిపురం పంచాయతీల్లోని పంట పొలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావంతో వరి పంట పూర్తిగా పాడైపోవడంతో రైతులు నష్టపోయారన్నారు. సంబంధిత వ్యవసాయాధికారుల ద్వారా పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దనరెడ్డిని వినతిపత్రం ద్వారా కోరినట్టు చెప్పారు. ఆయన వెంట రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, సర్పంచ్ నీలాపు సారధిరెడ్డి, రైతులు ఉన్నారు.


వరిపంటను పరిశీలిస్తున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

వైభవంగా గారమ్మతల్లి ఆలయ ప్రతిష్ట

కవిటి: కె.కొత్తూరులోని గారమ్మతల్లి ఆలయ ప్రతిష్ట బుధవారం వైభవంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం శోభాయాత్రగా జలయాత్ర నిర్వహించి ఆలయ ప్రతిష్టా మండపం, విగ్రహాల శుద్ధి కార్యక్రమం చేపట్టారు. రెండో రోజు విగ్రహ ప్రతిష్ట విశేష హోమాలు, విశేష పూజాధికాలు చేశారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు ముందు ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.


అమ్మవారి తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

గుడి నిర్మాణానికి పునఃప్రతిష్ట

కోటబొమ్మాళి: స్థానిక మేజర్ పంచాయతీ పరిధి ప్రకాష్‌నగర్‌కాలనీ సమీపం పెద్దకొండవద్ద గల దుర్గమ్మగుడి నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. గుడి నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు సంకల్పించారు. ఇందులో భాగంగా బుధవారం పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని వార్డు సభ్యుడు దాసరి మోహనరావు ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామస్తులు, భవానీ భక్తుల సహకారంతో పనులు ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, దాసరి నాగరాజు, తెలగవలస మోహనరావు, వలంటీర్ గంధాపు ప్రశాంత్ ఉన్నారు.


పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు